RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 278

గురువారం
అక్టోబర్ 09, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

3లో..

- ఆస్తులు, అప్పులతో సహా..అఫిడవిట్ ద్వారా..
- లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో కంటెస్ట్ చేసే క్యాండిడేట్లు..
- స్పష్టంగా వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



# అన్నీ చెప్పాల్సిందే!

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో పోటీచేసే క్యాండిడేట్స్ తమ ఆస్తుల వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్ఈసీ తెలిపింది. విద్యార్హతలు, ఇద్దరు సాక్షులతో సంతకాలు చేయించాలని స్పష్టం చేసింది. క్యాండిడేట్స్ తమ నేరచరిత్ర, ఆస్తులు, అప్పులు, విద్యార్హతలకు సంబంధించిన ఇద్దరు సాక్షులు ధ్రువీకరించిన స్వీయ ప్రకటన(అఫిడవిట్)ను నామపత్రంతో పాటు దాఖలు చేయాల్సి ఉంటుందని ఇటీవల రాష్ట్ర ఎన్నికల నియమావళి స్పష్టంగా పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అన్ని జిల్లాల కలెక్టర్‌లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

**– అభ్యర్థులు.. ఈ వివరాలు తెలపాలి**

జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు, సర్పంచ్ , పంచాయతీ వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు నేరపరమైన పూర్వాపరాలు, సివిల్, క్రిమినల్ కేసులు, విధించిన శిక్షలు, కోర్టుల్లో పెండింగ్ కేసుల వంటి వివరాలతో పాటు తమకు సంబంధించిన స్థిర, చరాస్తులు, అప్పులు, విద్యార్హతలను విధిగా ఎన్నికల సంఘానికి సమర్పించాలి. అభ్యర్థి తనతో పాటు కుటుంబ సభ్యులైన భార్య, కుమార్తె, కుమారుడికి సంబంధించిన వివరాలను సైతం పొందుపర్చాలి. ఒకవేళ కుమార్తెకు వివాహమైతే ఆమె వివరాలు వెల్లడిం చాల్సిన అవసరం లేదు. కుమారుడికి వివాహమైతే కోడలి వివరాలు తప్పకు ండా పేర్కొనాలి. కుమారుడు, కోడలు కుటుంబం విడిగా నివసిస్తుంటే ఆమె అవసరం ఉండదు. నామ పత్రంతో పాటు అందించే ధ్రువీకరణ పత్రంలో గడిని ఖాళీగా వదిలేయ రాదు. తనకు వర్తించదని, లేదా నదారత్ అని రాయాల్సి ఉంటుంది. లేదంటే నామినేషన్ తిరస్కరణకు గురయ్యే ప్రమాదం కూడా ఉంది. అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్ ప్రకారం నేర చరిత్ర, ఆస్తులు, అప్పులు ఇంకా పూర్తి వివరాలను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో అదే రోజు ప్రదర్శిస్తుంది. స్వీయ ధ్రువీకరణ తప్పుగా ఇచ్చినట్లు రుజువైతే క్రిమినల్ కేసు నమోదవుతుందని ఎన్నికల నియమావళి స్పష్టంగా తెలిపింది.

**– ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎంపీ అభ్యర్థుల మాదిరిగా..**

శాసనసభ, శాసనమండలి, పార్లమె ంట్ ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ అభ్యర్థుల నుంచి అఫిడవిట్ ద్వారా వివరాలు తెలుసుకుంటున్న ఎన్నికల సంఘం ఈసారి తొలిసారిగా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలను పక్కాగా తెలుసుకోవాలని నిర్ణయించింది. మొత్తం 5 విడతలుగా స్థానిక సంస్థల పోలింగ్ జరగ నుంది. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపిన విషయం తెలిసిందే. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని తెలిపింది. ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతారు.

**– నవంబర్11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపు**

నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

**– నేడు ఎంపీటీసీ, జెడ్పీటీసీ నోటిఫకేషన్**

గురువారం యథావిధిగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. బుధవారం హైకోర్టు ఎన్నికలకు స్టే ఇచ్చేందుకు నిరాకరించగా, మొదటి విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘం కమిషనర్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్లు వెల్లడించారు. నామినేషన్లు, శాంతిభద్రతలపై ఈసీ పలు సూచనలు చేసింది.

---

## అదమరిస్తే అంతే
# సంగతులు



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక రింగ్ రోడ్డు నుండి విలాసాగర్ వైపు వెళ్లే రోడ్డు కమాన్ కింద రోడ్డు కు పొడవుగా రోడ్డు మధ్యలో మోకాలు లోతు వరకు పెద్ద పెద్ద గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అలాగే వర్షాలు కురిసినప్పుడు ఆ గుంతలో నీరు నిలిచి రోడ్డుపై గుంత లోతు తెలియక వాహనదారులు కాలినడకన వచ్చే వాళ్ళు ఆందోళన చెందుతున్నారు. గుంత వల్ల ఈ రోడ్డు రాకపోకలకు అద్వాన్నంగా మారింది. రోడ్డు పాడై సంవత్సరాలు గడిచిన ఏ అధికారి గాని ఏ నాయకుడు గాని పట్టించుకోవడం లేదు ఇంకా పది, పదిహేను, రోజుల్లోపు రైతులు పంట పొలాలు కోసుకొని, వడ్ల సెంటర్ కు తీసుకుపోవాలంటే అదే దారి అలాగే ఈ రోడ్డు విలాసాగర్ నుండి గంగాధర, కరీంనగర్, హైవే కు కలిసి ఉంటుంది. ఈ దారి వెంబడి ప్రతి రోజు వందలాది వాహనాలు నడుస్తుంటాయి. ఈ రోడ్డు పై ప్రయాణం చేయాలంటే వాహనదారులు, బాటసారులు కూడా భయపడే పరిస్థితి నెలకొంది కాబట్టి అధికారులు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకొని రోడ్డు బాగుచేయాలని వాహనదారులు, గ్రామ ప్రజలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

---

# గర్షకుర్తి గ్రామంలో దారుణం

**- వృద్ధ దంపతులపై మత్తు మందు చల్లిన దుండగులు - చికిత్స పొందుతూ బుధవారం శంకరయ్య మృతి**

**వేదన్యూస్, గంగాధర :**



గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో వృద్ధ దంపతులపై మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు మత్తు మందు చల్లి దొంగతనానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో నివసిస్తున్న గజ్జల శంకరయ్య, లక్ష్మి అనే వృద్ధ దంపతుల పై మంగళవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు మత్తు మందు చల్లి దొంగతనానికి పాల్పడినట్లు ఇరుగు పొరుగు వాళ్ళు తెలిపారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా స్పృహ లోకి రాకపోవడం తో అంబులెన్స్ లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గర్షకుర్తి గ్రామంలో ఒంటరిగా వృద్ధ దంపతులు నివసిస్తూ ఉండటం గమనించిన దుండగులు మత్తు మందు చల్లారు. ఇద్దరు స్పృహ తప్పి పడిపోగా ఇదే అదునుగా భావించి ఇంట్లోకి దూరిన దుండగులు గజ్జల లక్ష్మి మెడలో ఉన్న రెండన్నర తులాల బంగారు పుస్తెల తాడు ఎత్తుకెళ్లినట్టు గ్రామస్తులు ఇరుగు పొరుగు వాళ్ళు అనుమానిస్తున్నారు.

శంకరయ్య ఇల్లు మిగతా ఇళ్లకు దూరంగా ఉండడం, పిల్లలు లేక దంపతులు ఇద్దరే ఒంటరిగా ఉంటున్నట్టు గ్రహించిన గుర్తు తెలియని వ్యక్తులు ఈ దారుణానికి పాల్పడినట్టు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న ఎస్సై వంశీ కృష్ణ, బుధవారం వృద్ధ దంపతుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి ఈ విషయం పై ఇరుగు పొరుగు, వారిని బంధువులను వివరాలు అడిగి తెలుసుకొని వారు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బుధవారం మద్యాన్నం సమయం లో ఎస్సై వంశీకృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వృద్ధ దంపతులను వివరాలు అడిగి తెలుసుకోగా శంకరయ్య మరణించినట్లుగా తన బార్య ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు తెలిపారు.

---

# మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

**వేద న్యూస్, చొప్పదండి :**

కుల, జాతి అహంకారంతో ఒక మంత్రి హోదాలో ఉండి మరో మంత్రి పై అహంకారం అసభ్య పదజాలంతో మాట్లాడిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని చొప్పదండి మండలం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం - పట్టణ శాఖ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కడారి గంగరాజు డిమాండ్ చేశారు. ఒక పక్క సమానత్వం అంటూ వేదికలపై ప్రసంగాలు చేస్తూ ఆదర్శంగా అని చెప్పుకొంటున్న పొన్నం దళిత మంత్రి అనే వివక్షతో దున్నపోతు అని, వాడు వీడు అనే అహంకారంతో చేసిన వాఖ్యలపై వెంటనే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత సంఘాల ద్వారా లేఖలు వ్రాసి వెంటనే తన (మంత్రి పదవికి రాజీనామా చేయాలని) డిమాండ్ చేస్తామని హెచ్చరిం చారు. కుల బావన, మత అహంకారముతో ఎంత పెద్ద హోదాలో ఉన్న వారైనా సరే దళితులను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. అలాగే సుప్రీంకోర్టు

మిగతా 4వ పేజీలో..



వేద న్యూస్

గురువారం అక్టోబర్ 09, 2025

# 40వ సారి రక్త దానం చేసిన గొల్లపెల్లి నరేష్

**వేద న్యూస్, చొప్పదండి :**



చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామస్తులు, సోషల్ ఆక్టివిస్ట్, బ్లడ్ డొనేషన్ మోటివేటర్ చొప్పదండి లయన్స్ క్లబ్ సభ్యులు గొల్లపెల్లి నరేష్ తన పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్ చిరంజీవి బ్లడ్ బ్యాంకు లో అరుదైన తన బి నెగిటివ్ రక్తాన్ని 40వ సారి దానం చేసారు. గత 10 సంవత్సరాలుగా అత్యవసర సమయంలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడు తున్నందుకు చాలా సంతోషకరం అని నరేష్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు, పెళ్లి రోజు మరియు వివిధ శుభకార్యాల రోజులలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని గొల్లపెల్లి నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనార్ డా. సంపత్ కుమార్, అఖిల భారత చిరంజీవి యువత ఛైర్మెన్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ స్వామి నాయుడు పాల్గొని గొల్లపెల్లి నరేష్ చేస్తున్న రక్త దాన సేవలను గూర్చి అభినందించారు.

# సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

## - అదనపు కలెక్టర్ గద్దం నగేష్

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**




సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ గద్దం నగేష్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆయా శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ఎలా అమలులోకి వచ్చింది? చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తెలియజేశారు. అదనపు కలెక్టర్ గద్దం నగేష్ మాట్లాడారు. సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, ఉద్యోగుల విధులు, బాధ్యతలు తదితర సమాచారాన్ని తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. దేశ భద్రత, రహస్య ఇతర ఇబ్బందులు ఎదురయ్యే సమాచారం మినహా అన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి వివరాలు ఉండాలని తెలిపారు. ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో వారికి సమాధానం ఇవ్వాలని సూచించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సమాచారం ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం అంతా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక స్థానాల్లో మాదిగలను గెలిపించుకోవాలి

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాదిగల అలయ్- బలయ్ కార్యక్రమాన్ని స్థానిక శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్నటువం టి మాదిగ కులస్తులందరూ కలిసి ఒక తీర్మానాన్ని ఏర్పరచుకొని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా ఎక్కడైతే రిజర్వేషన్ కేటాయించినచో ఆ స్థానం నుంచి మాదిగ అభ్యర్థులను ఘనంగా గెలిపించుకోవాలని కోరారు. అంతేకాకుండా రాజ్యాంగం ఇచ్చినటు వంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొని కోరారు. ఈ సందర్భంగా సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ మండలంలోని ఏఏ గ్రామాల్లో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించినటువంటి ఎంపీటీసీ మరియు సర్పంచ్ స్థానాల్లో మాదిలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మాదిగల యొక్క సత్తా స్థానిక సంస్థ ఎన్నికల్లో నిరూపించాలని ఇట్టి కార్యక్రమ ఉద్దేశించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు సీనియర్ నాయకులు,అన్ని గ్రామాల మాదిగ కుల బాంధవులందరూ పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం!

**వేద న్యూస్ ,శాయంపేట :**



ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి అన్నారు బుధవారం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు ఇస్తూ, వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 22 నెలల కాంగ్రెస్ పాలనల రైతులకి ఇస్తామని చెప్పిన రైతు భరోసా ,రైతులకు ఏకకాలంలో రెండు లక్షల ఋణమాఫీ చేస్తా అని చేయలేదు, మహిళలకు ,వృద్ధుల పెన్షన్ ,వితంతువులకి ,వికలాంగులకి పెన్షన్ ఇస్తామని ఇవ్వలేదు. కళ్యాణలక్ష్మీ /షాదీ ముబారక్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే మేము తులం బంగారం ఇస్తామని ఆశ పెట్టింరు ఇవ్వలేదు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ, నిరుద్యోగ భృతి బాకీ, ఫీజు రీయింబర్స్మెంట్ కింద కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు బాకీ అంటూ ప్రజలకు వారు వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ కి తగిన బుద్ధి చెప్తామన్నారు. ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డ్ చూపించి బాకీ చెల్లించి ఓటు అడగాలన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పసుల ప్రవీణ్, మాజీ మండల అధ్యక్షులు ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు బి.నారాయణరెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి, సాంబరెడ్డి, చల్లా సమ్మిరెడ్డి, తుడుం వెంకటేష్, గజ్జి రమేశ్, పోతుగంటి సుభాష్, నక్క రాజు కార్యకర్తలు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 24 గంటల్లో 20 ఆపరేషన్లు

## - వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో శస్త్ర చికిత్సలు
## - వైద్యులకు సూపరింటెండెంట్ అభినందన

**వేద న్యూస్, వేములవాడ:**



వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మరో సారి 24 గంటల్లో 20 వివిధ రకాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు వైద్యులు. ఇందులో సాధారణ కాన్పులు 4, ఆపరేషన్లు ద్వారా 9, కంటి ఆపరేషన్లు 4, జనరల్ సర్జరీలు 2 , ఆర్థో ఆపరేషన్ ఒకటి ఉన్నాయి. ఆపరేషన్లు చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్లు సంధ్య, సోనీ, మాధవి ,పిల్లల వైద్యులు సుభాషిణి, చారి, రమణ, ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్,మత్తు వైద్యులు రాజశ్రీ, తిరుపతి, రవీందర్,కంటి వైద్యులు డాక్టర్ రత్నమాల, నర్సింగ్ ఆఫీసర్స్ ఝాన్సీ, జ్యోతి,అనసూయ, బ్లోసమ్ తో పాటు ఇందులో పాల్గొన్న ఇతర సిబ్బంది ని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య అభినందించారు. పేద ప్రజలకు రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అంకిత భావంతో అందించాలని తెలియజేశారు.

# క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలో మై భారత్, అలాగే కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో వాలీబాల్ 14 టీమ్స్ కబడ్డీ 8 టీమ్స్ పాల్గొన్నాయి. కబడ్డీ మొదటి బహుమతి బోయినిపల్లి టీం , రెండో బహుమతి నర్సింగాపూర్ టీం ,వాలీబాల్ మొదటి బహుమతి కొదురుపాక టీం , రెండో బహుమతి విలాసాగర్ టీం విజయం సాధించాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మై భారత్ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్, మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడారంగంలో రాణించాలని ఉన్నత విద్యతోపాటు మానసిక ఉల్లాసం నింపడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని రోజు రోజు యువత క్రీడల వైపు మొగ్గు చూపకుండా సమయాన్ని వృధా చేస్తున్నారని అంకిత భావంతో క్రీడల వైపు యువత ముందుకు రావాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుదురుపాక స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ర్యాకం రాజేష్, నాగుల వెంకటేష్, ఒజ్జెల అభి, మైలారం రాజు, నజీర్, కొండం శ్రీనివాస్ రెడ్డి, సారంపల్లి రాజు, రాజేంద్రప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## - దళిత రత్న చిన్నస్వామి డిమాండ్

**వేద న్యూస్, వరంగల్:**



భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై న్యాయవాది చేసిన దాడిని వరంగల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ , దళితరత్న నమిండ్ల చిన్న స్వామి తీవ్రంగా ఖండించారు. ఇది కేవలం ఒక వ్యక్తి చేసిన దాడిగా కాకుండా మనువాదం ముసుగులో జరిగిన దాడిగా భావిస్తున్నామని దళితరత్న నమిండ్ల చిన్న స్వామి తెలిపారు. ఈ దేశంలో సర్వోన్నతమైన న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తికే భద్రత కల్పించలేని పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఉన్నదనేది దేశ ప్రజలు గమనించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందనీ , ఈ దేశంలో దళిత బహుజనులకు స్వేచ్ఛగా బ్రతికే హక్కు లేదా ? అని ప్రశ్నించారు. వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి దోషిని కఠినంగా శిక్షించాలని కోరారు.

# ముగ్గురు సంతానం ఉన్నవాళ్లకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎన్నికల్లో ముగ్గురు సంతానం కలిగిన వారికి కూడా అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో నాయకులు ప్రకటన విడుదల చేశారు. పక్క రాష్టం లో ముగ్గురు సంతానం కలిగిన వాళ్ళు ఎన్నికల్లో పోటీ చేయకూడదు అనే నిబంధనను ఎత్తివేస్తూ వారికి ఎలాగైతే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించారో, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ నిబంధనను ఎత్తివేయాలని అలాగే రాష్టంలో ఎంతోమంది ప్రజలకు సేవ చేయాలని ఆశతో ఉన్న నాయకులు నిబంధనతో వారు పోటీ చేయలేకపోవడం జరుగుతుంది కావున ముఖ్యమంత్రి, అలాగే పంచాయతీరాజ్ మంత్రి, సమాలోచనచేసి నిబంధన ఎత్తివేయాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సస్ డైరెక్టర్ కనకయ్య, మాజీ సర్పంచ్ మాడిశెట్టి జనార్ధన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పుల బుచ్చిరాములు పటేల్, జేఏసీ అధ్యక్షులు మాడిశెట్టి గంగయ్య, పటేల్ స్వామి,పటేల్ రమేష్, రాజులు, పాల్గొన్నారు.

వేద న్యూస్



## మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

చీఫ్ జస్టిస్ భూషణ్ గవాయ్, అడ్వకేట్ రాకేష్ కిషోర్ బూటుతో దాడి చేసిన దాని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆయన పైన సుప్రీం కోర్టు బార్ కౌన్సిల్ నుండి శాశ్వతం తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి చర్యలు భవిషత్తులో జరగకుండా కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ బార్ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి మహేష, తోడేటి రత్నం, మాజీ ఎంపీటీసీ, రిటైడ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య, కడారి రాజలింగం, మాచర్ల ఓదయ్య, కొలపురి ప్రభాకర్, కొత్తూరి నరేందర్, కళ్లేపెల్లి ప్రశాంత్, వడ్లూరి రవి కళ్యాణ్, పెద్దెల్లి అనిల్, గసికంటి మహేష్, ఈదునూరి రామ రావు, వడ్లూరి శశి కుమార్, అనంతుల నరేష్, ఏలగుర్తి రాకేష్, పోగుల రాజు, కళ్లేపెల్లి రీషి, గజ్జెల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయి



**వేద న్యూస్, చొప్పదండి /రామడుగు:**

రాష్ట్రాన్ని పాలించే నాయకులు పల్లెల అభివృద్ధి విస్మరించగా కేంద్రం నుండి వచ్చే నిధులతోనే నేడు గ్రామాలు అభివృద్ధి పథంలో ఉన్నాయని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ అన్నారు. ఎన్నికల వేళా పార్టీ కార్య క్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం మండలంలోని కురుమ పల్లి, పందికుంట పల్లి, శానగర్ గ్రామాల్లో కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు. అన్ని ఎంపీటీసీ, స్థానాలతో పాటు ఎంపీపీ జెడ్పీటీసి స్థానాలు ఈసారి బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు. ప్రతి కార్యకర్త కేంద్రం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.

## వచ్చే ఏడాది జీతాల్లో 9% పెరుగుదల : సర్వే



ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించినప్పటికీ.. వినియోగం, పెట్టుబడులు, విధానపరమైన మద్దతు కారణంగా వచ్చే ఏడాది భారత్ లో ఉద్యోగుల జీతాలు 9 శాతం పెరిగే అవకాశం ఉంది. యాన్యువల్ శాలరీ ఇంక్రీజ్ అండ్ టర్నోవర్ సర్వే ద్వారా ఈ విషయం వెల్లడైంది. 2025లో నమోదైన 8.9 శాతం జీతాల వృద్ధి కంటే.. వచ్చే ఏడాది జీతాలు సుమారు 9 శాతం పెరుగుతాయని సర్వే అంచనా వేసింది. భారత్‌లోని దాదాపు 1,060 సంస్థల నుంచి అభిప్రాయాలను సేకరించింది. ఇందులో 2026లో రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలు 10.9 శాతం, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు 10 శాతం చొప్పున జీతాలు పెంచే అవకాశం ఉన్నట్లు తేలింది. అయితే టెక్నాలజీ కన్సల్టింగ్ రంగంలో జీతాల వృద్ధి గతేడాదితో పోలిస్తే కొంత తగ్గుదల కనిపిస్తోంది. ఎగుమతులు తగ్గడం, ఏఐ (కృత్రిమ మేధస్సు) ప్రభావం కారణంగా టెక్నాలజీ కన్సల్టింగ్ రంగాలు మాత్రం జీతాల పెంపు 6.5 శాతానికే పరిమితం చేయనున్నాయి. 2025 ఐటీ కంపెనీలు 7 శాతం జీతాల పెరుగుదలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ఆటోమోటివ్, వాహనాల తయారీలో జీతాల పెంపు 9.6 శాతంగా అంచనాలు ఉన్నాయి. ఇంజినీరింగ్ డిజైన్ సేవల్లో (9.7 శాతం), రిటైల్ (9.6 శాతం), లైఫ్ సైన్సెస్ (9.6 శాతం) జీతాల పెరుగుదల ఉండే అవకాశం ఉందని సదరు సర్వే వెల్లడించింది.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

మహిళలపై జరిగే నేరాలు, ఘోరాలు,అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ కానిస్టేబుల్ కే. వంశీ కృష్ణ అన్నారు. హన్మకొండ లోని గవర్నమెంట్ హై స్కూల్ న్యూ శ్యాంపేట్ జాగీర్ స్కూల్లో దాదాపు 100మంది విద్యార్థి,విద్యార్థినిలకు మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న సైబర్ నేరాలు, అఘాయిత్యాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ కానిస్టేబుల్ కే. వంశీ కృష్ణ మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, వాట్సాప్,స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై అవగాహనా కలిగి ఉండాలని, తెలియని ప్రదేశాలకు ఒంటరిగా ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ-సేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలని, టీ-సేఫ్ ఆప్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ వరంగల్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ 1930కి ఫిర్యాదు చేయాలని, షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257,




సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హై స్కూల్ న్యూ శ్యామ్ పేట్ జాగీర్, హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు, షీ టీమ్ కానిస్టేబుల్ ఎండీ. ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకాల ఒత్తిడి.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయ. ఐటీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మినహా అన్ని రంగాల్లో అమ్మకాలు కనిపించాయి. దాంతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు ఉదయం ఫ్లాట్‌గానే మొదలయ్యాయి. ఆ తర్వాత మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి స్వల్పంగా కోలుకోవడంతో భారీ నష్టాల నుంచి బయటపడ్డాయి. ఉదయం 81,899.51 పాయింట్ల ప్రారంభమైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 81,646.08 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. అత్యధికంగా 82,257.74 పాయింట్ల గరిష్టానికి పెరిగింది. చివరకు 153.09 పాయింట్లు తగ్గి.. 81,773.66 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 62.15 పాయింట్లు తగ్గి 25,046.15 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4శాతం పతనమయ్యాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.7 శాతం, ఐటీ 1.5శాతం లాభపడ్డాయి. ఇక రియాల్టీ, టెలికాం, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఆటో 0.3శాతం నుంచి 2శాతం వరకు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, జియో ఫైనాన్షియల్, ఓఎన్‌జీసీ, ట్రెంట్ నష్టాల్లో ముగియగా.. టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, మ్యాక్స్ హెల్త్‌కేర్ లాభపడ్డాయి. రూ.695.83 ఫ్లోర్ ధరతో క్యూఐపీని ప్రారంభించిన తర్వాత అనంత్ రాజ్ షేర్లు 5శాతం తగ్గాయి. రూ.707 కోట్ల విలువైన ఆర్డర్ల తర్వాత సాత్విక్ గ్రీన్ ఎనర్జీ షేర్లు 10శాతం వృద్ధి చెందింది. క్యూవన్ లాభం 67శాతం పెరిగినప్పటికీ మంగళసూత్ర షేర్ల శ్రింగర్ హౌస్ 2శాతం పతనమయ్యాయి. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి నీలా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర 11శాతం పెరిగింది. ది కార్డ్ కంపెనీతో సహకారంతో డ్రీమ్‌ఫోక్స్ సర్వీసెస్ షేర్ ధర 5శాతం పెరిగింది. జాగ్వార్ ల్యాండ్ రోవర్ క్యూ2 హోల్‌సేల్స్ 24.2శాతం తగ్గడంతో టాటా మోటార్స్ షేర్లు 2.5శాతం పడిపోయాయి. క్యూ2లో రూ.4,570 కోట్ల ప్రీసేల్స్ ఉన్నప్పటికీ లోధా డెవలపర్స్ షేర్లు 1.5శాతం తగ్గాయి. త్రైమాసిక గణాంకాలు మెరుగ్గా ఉండడంతో టైటాన్ షేర్లు 4శాతం పెరగ్గా.. బార్వాహ్ ప్లాంట్‌లో తయారీ ప్రారంభించడంతో అసోసియేటెడ్ ఆల్కహాల్, బ్రూవరీస్ షేర్లు దాదాపు 3శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్, ఆర్‌బీఎల్ బ్యాంక్, ఎంఆర్‌ఎఫ్, హీరో మోటోకార్ప్, కెనరా బ్యాంక్, గాబ్రియేల్ ఇండియా, యాత్ర ఆన్‌లైన్, అథర్ ఎనర్జీ, ట్రైమెక్స్ గ్రూప్, ఇంద్రప్రస్థ మెడికల్, నెట్‌వెబ్, ఐనాక్స్ గ్రీన్, జీఆర్ఎం ఓవర్సీస్, వీ2 రిటైల్ వంటి 120 కంటే ఎక్కువ స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి.

## విడుదల తేదీని ప్రకటించిన కార్తీ 'వా వాతియర్'

సినిమా : స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జీఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పలుసార్లు వాయిదా పడుతూ వస్తుంది. అయితే ఈ తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ఎట్టకేలకు ప్రకటించింది. ఈ సినిమాను డిసెంబర్ 05న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్ధార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.

## భారత జాతీయ జట్టు అని పిలవొద్దని పిటిషన్..

డెస్క్ : భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలోని క్రికెట్ జట్టును భారత జాతీయ క్రికెట్ జట్టుగా పిలువడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది. విచార సందర్భంగా పిటిషనర్‌కు హైకోర్టు చీవాట్లు పెట్టింది. ఇలాంటి పిటిషన్లతో విలువైన కోర్టు సమయాన్ని వృథా చేయొద్దంటూ హెచ్చరించింది. అయితే, ప్రభుత్వ యాజమాన్యంలోని దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో వంటి సంస్థలు బీసీసీఐ ఆధ్వర్యంలోని భారత జట్టును 'టీమిండియా'గా పిలువడంపై న్యాయవాది రీపక్ కన్సల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషన్‌ను బుధవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావులతో కూడిన ధర్మాసనంపై పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఆడుతున్న జట్టును భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం లేదని మీరు చెబుతున్నారా? అని ప్రశ్నించింది. బీసీసీఐని పక్కన పెడితే.. దూరదర్శన్, మరో సంస్థ అయినా టీమిండియా అని పిలిస్తే, చూపిస్తే అది భారత జట్టు కాకుండా పోతుందా? అంటూ ప్రశ్నించింది. క్రీడల్లో ప్రభుత్వ జోక్యం ఉంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో తెలుసా? అంటూ ధర్మాసనం గుర్తుచేసింది. పిల్‌ను విచారించడం కోర్టు సమయాన్ని వృథా చేయడమేనని అభిప్రాయపడ్డ కోర్టు.. మంచి అంశాలపై పిల్ దాఖలు చేయాలని సూచించింది. బీసీసీఐ అనేది తమిళనాడు సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద నమోదైన ఒక ప్రైవేట్ సంస్థ అని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 12 ప్రకారం అది ప్రభుత్వం పరిధిలోకి రాదని న్యాయవాది రీపక్ కన్సల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ సైతం బీసీసీఐని జాతీయ క్రీడా సమాఖ్య గా గుర్తించలేదని.. ఈ విషయం ఆర్టీఐ ద్వారా వెలుగులోకి వచ్చిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రచార సంస్థలు టీమిండియా, భారత జాతీయ జట్టు అని పిలువడం, జాతీయ జెండాను ఉపయోగించడం చట్టవిరుద్ధమన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడంతో పాటు ప్రైవేట్ సంస్థకు అనవసరమైన ప్రయోజనం చేకూరుస్తుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. చిహ్నాలు, పేర్ల (అక్రమ వినియోగ నిరోధక) చట్టం-1950, ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా-2002ను ఉల్లంఘించడమే అవుతుందని వాదించారు.



వేద న్యూస్

గురువారం అక్టోబర్ 09, 2025

# ఒక అడుగు ముందుకు వేయవలసి వచ్చింది.



సినిమా : రాశి ఖన్నా .. వెండితెరపై అందాల జలతారు. పాలసరస్సులో తెల్ల తామరలాంటి రాశి ఖన్నాకి అభిమానులు పెరగడానికి ఎక్కువ కాలం పట్టలేదు. అందం .. అమాయకత్వం కలగలిసినట్టుగా ఉండటమే రాశి ఖన్నాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. ఆమె తన కెరియర్ ను మొదలుపెట్టిన కొత్తలో, అవకాశాల కోసం తొందరపడినట్టుగా కనిపించలేదు. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన పాత్రలనే పోషిస్తూ వెళ్లింది. ఈ ప్రయత్నంలో కొన్ని విజయాలు ఆమె ఖాతాలో చేరిపోయాయి. తొలినాళ్లలో రాశి ఖన్నా పెద్దగా స్కిన్ షో కూడా చేయలేదు. అయితే స్కిన్ షో చేయడానికి ఏ మాత్రం మొహమాటపడని కొంతమంది హీరోయిన్స్ నుంచి పోటీని తట్టుకోవడానికీ, బాలీవుడ్ దిశగా అడుగులు వేయడానికి రాశి ఖన్నా కూడా గ్లామర్ డోస్ పెంచే విషయంలో ఒక అడుగు ముందుకు వేయవలసి వచ్చింది. అయినా టాలీవుడ్ వైపు నుంచి ఆశించిన స్థాయిలో ఆమె ముందుకు వెళ్లలేదు. అందుకు కారణం వరుసగా ఫ్లాపులు ఎదురవుతూ ఉండటమే. ఈ నేపథ్యంలో 2022 తరువాత ఆమె తెలుగులో చేసిన సినిమా ఒకటి ఈ నెల 17వ తేదీన థియేటర్లకు వస్తోంది. ఆ సినిమా పేరే 'తెలుసుకదా'. సిద్ధూ జొన్నలగడ్డ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకి నీరజ కోన దర్శకత్వం వహించారు. మరో కథానాయికగా శ్రీనిధి శెట్టి కనిపించనుంది. చాలా గ్యాప్ తరువాత వస్తున్న రాశీ ఖన్నాకీ, 'జాక్' ఫ్లాప్ తరువాత వస్తున్న సిద్ధూకి ఈ సినిమా ఫలితం చాలా కీలకమనే చెప్పాలి.


# సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



సినిమా : గత ఏడాది చిన్న సినిమాగా విడుదలై అంచనాలు మించి భారీ విజయాన్ని సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా కాంబో మళ్లీ రిపీట్ కానుందన్న వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రేక్షకులతో బాగా కనెక్ట్ అయ్యేలా తెరకెక్కిన ఆ చిత్రానికి దర్శకత్వం వహించిన యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ యదు వంశీ , నిర్మాత నిహారిక కొణిదెల మళ్లీ కలిసి కొత్త ప్రాజెక్ట్ కోసం చర్చలు జరుపుతున్నారని సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం, ఈ కొత్త సినిమా 2026లో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కనుంది. 'కమిటీ కుర్రోళ్లు' విజయం తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో ఇండస్ట్రీలో ఆసక్తి నెలకొంది. కమిటీ కుర్రోళ్లు' సినిమాకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ సినిమాతో 11 మంది హీరోలు , 4గురు హీరోయిన్‌లు తెలుగు తెరకు పరిచయం అయ్యారు. రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ.18.5 కోట్లు థియేట్రికల్ వసూళ్లు , రూ.6 కోట్లు నాన్ థియేట్రికల్ బిజినెస్ సాధించి మొత్తం రూ.24.5 కోట్లు రాబట్టి సెన్సేషన్ సృష్టించింది. అవార్డుల రేసులో కూడా 'కమిటీ కుర్రోళ్లు' దుమ్ము రేపింది. సైమా 2025లో ఈ చిత్రం ఘన విజయం సాధించింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెల, బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా సందీప్ సరోజ్ అవార్డ్ అందుకున్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో కూడా రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను దక్కించుకుంది. జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుతో పాటు ఉత్తమ డెబ్యూ డైరెక్టర్ అవార్డు యదు వంశీ దక్కించుకున్నాడు. ఇక ప్రస్తుతం పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.2 గా మరో ప్రాజెక్ట్ ఇటీవలే ప్రారంభమైంది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో సంగీత్ శోభన్ , నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. ఫ్యాంటసీ%-%కామెడీ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు.

# విడుదల తేదీని ప్రకటించిన కార్తీ 'వా వాతియర్'

సినిమా : స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జిఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పలుసార్లు వాయిదా పడుతూ వస్తుంది. అయితే ఈ తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ఎట్టకేలకు ప్రకటించింది. ఈ సినిమాను డిసెంబర్ 05న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్ధార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.



# అందాల రాకుమారికి పెరుగుతున్న ఆఫర్లు!




సినిమా : కొంతమంది హీరోయిన్లకు స్టార్ హీరోల జోడీకట్టే ఛాన్స్ ఆరంభంలోనే వస్తుంది. మరికొంత మంది హీరోయిన్స్ కి అలాంటి అవకాశాలు కాస్త లేట్ గా వస్తాయి. ఇంకొంతమంది హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాలలో వేషాల కోసం తొందరపడకుండా, నిదానంగా తమ కెరియర్ ను కొనసాగిస్తూ ఉంటారు. అలాంటివారి ప్రతిభకు అదృష్టం తోడైతే భారీ సినిమాలు నేరుగా వచ్చి పలకరిస్తాయి. సంచలన విజయాన్ని దోసిట్లో పెడతాయి. అలాంటి హీరోయిన్స్ లో ఒకరిగా రుక్మిణి వసంత్ కనిపిస్తుంది. 'సప్త సాగరాలు దాటి' సినిమా చూసినవారు, అమ్మాయి ఎంత పద్ధతిగా ఉంది అనుకున్నారు. ఈ మధ్య కాలంలో చీరకట్టులో ఇంత అందంగా ఉన్న హీరోయిన్స్ ను చూడలేదని చెప్పుకున్నారు. అయితే ఈ అమ్మాయి చీరకట్టులోనే బాగుంటుందనే అభిప్రాయాలు పెరుగుతూ ఉండటంతో, ఆ ముద్ర నుంచి బయటపడటానికి .. గ్లామరస్ గా మెరవడానికి రుక్మిణి ప్రయత్నం చేస్తూ వచ్చింది. సరిగ్గా ఆ సమయంలో వచ్చిన 'కాంతార చాప్టర్ 1' ఆమె ముచ్చట తీర్చింది. ఈ సినిమాలో యువరాణి పాత్రలో ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ బద్ధకాన్ని వదిల్చి వేస్తోంది. ఈ నేపథ్యంలో కన్నడతో పాటు, తెలుగు .. తమిళ భాషల్లో ఆమెకి ఆఫర్లు పెరుగుతున్నట్టుగా తెలుస్తోంది. తెలుగు ఆడియన్స్ మాత్రం వెంకటేశ్ .. పవన్ కల్యాణ్ .. ప్రభాస్ వంటి సీనియర్ స్టార్ హీరోల సరసన నాయికగా ఈ బ్యూటీ సరిగ్గా కుదురుకుంటుందని అభిప్రాయ పడుతున్నారు. త్వరలోనే వారి ముచ్చట తీరుతుందేమో చూడాలి. ప్రస్తుతం ఆమె ఎన్టీఆర్ జోడీగా 'డ్రాగన్' చేస్తున్న సంగతి తెలిసిందే.



# హాట్ టాపిక్‌గా కిరణ్ అబ్బవరం కామెంట్స్

సినిమా : ఎస్ఆర్ కళ్యాణమండపం సినిమాతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. ఈ మూవీ తర్వాత బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులు చేస్తూ బిజీగా ఉన్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ త్వరలోనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది కిరణ్ అబ్బవరం టీం. అయితే ఓ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో కిరణ్ అబ్బవరం చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. నాన్ తెలుగు హీరోల సినిమాలు తరచూ తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదలవుతుంటాయి. కానీ తెలుగు యాక్టర్లు మాత్రం ఇతర ప్రాంతాల్లో సినిమాలు విడుదల చేసుకోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నాడు. గతేడాది దీపావళికి రిలీజైన చిత్రం . బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. అయితే తమిళనాడులో (డబ్బింగ్ వెర్షన్)మాత్రం విడుదల కాలేదు. దీంతో అంతా షాకయ్యారు. తమిళనాడులో విడుదల చేయాలని చాలా ప్రయత్నించామన్న కిరణ్ అబ్బవరం ఆ టైంలో పడ్డ ఇబ్బంది గురించి షేర్ చేసుకున్నాడు. కఠినమైన వాస్తవం ఏమిటంటే మాకు తమిళనాడులో స్క్రీన్లు దొరకవని చెప్పారు. మొదటి వారం ముగిసే వరకు అసలు తెలుగు వెర్షన్‌కు కూడా సరైన స్క్రీన్లు దొరకలేదు. ఆ తర్వాత ప్రేక్షకుల నుంచి డిమాండ్ ఉన్నప్పటికీ మాకు 10 స్క్రీన్లు మాత్రమే దొరికాయన్నాడు కిరణ్ అబ్బవరం.

# కంప్లీట్ మేకోవర్..
# గ్లామర్ డోస్ పెంచేసిన కళ్యాణి ప్రియదర్శన్




సినిమా : లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. కోలీవుడ్ నటుడు రవిమోహన్ నటిస్తున్న ఫాంటసీ ఫిల్మ్ %+వఅఱవ%. మేకర్స్ ఈ మూవీ నుంచి %ూఎఎఱ ూఎఎఱ% అంటూ సాగే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. కలర్‌ఫుల్‌గా సాగుతున్న ఈ పాటను చూసి స్టన్ అవుతున్నారు నెటిజన్లు. దీనిక్కారణం ఏంటనుకుంటున్నారా..? ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు %+వఅఱవ% కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చింది.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073